ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20-7-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముందు ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది.
2. మాదకద్రవ్య రహిత భారత్ ను సాధించడంలో - యువ ఆధ్యాత్మిక సదస్సు - కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. కేరళ, కోస్తా కర్ణాటకలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.
4. ఆస్ట్రేలియాలో జరిగిన 66వ అంతర్జాతీయ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ 2025లో - భారత్ మూడు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్య పతకం గెలుచుకుంది.

---------------------------

**KIREN RIJIJU**

రేపు ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముందు ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పార్లమెంటు ఉభయ సభలు సజావుగా సాగేలా ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతుంది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ, పార్లమెంటులో ముఖ్యమైన అంశాలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అంతేకాకుండా - జన్ విశ్వాస్ సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా నిర్వాహణ బిల్లు 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2024 వంటి ముఖ్యమైన చట్టాలపై చర్చించి, ఆమోదింపచేసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు.

**NSD**

----------------------------

## OPPOSITION MEETING

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రతిపక్ష ఇండి కూటమి నాయకుల సమావేశం నిన్న వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జరిగింది, ఈ సమావేశంలో కాంగ్రెస్, టిఎంసి, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యుబిటి), డిఎంకె, సీపీఐ (ఎం), NCP-SCP లు పాల్గొన్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎస్పీ నాయకుడు రాంగోపాల్ యాదవ్, డిఎంకెకు చెందిన తిరుచ్చి శివ ఈ సమావేశంలో పాల్గొని, వారి వ్యూహాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారీ మీడియాతో మాట్లాడుతూ... పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి అంశాలను సభలో ప్రస్తావించడానికి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు.

**NSD**

----------------------------

## PM - DRUG FREE INDIA

మాదకద్రవ్య రహిత భారత్ ను సాధించడంలో - యువ ఆధ్యాత్మిక సదస్సు - కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి - మన్సుఖ్ మాండవీయ పోస్ట్ కు స్పందిస్తూ మోదీ... మాదకద్రవ్య రహిత భారత్ ను నిర్మించడంలో - యువ ఆధ్యాత్మిక సదస్సు ఎలా ఉపయోగపడుతుందో మాండవీయ వివరిస్తున్నారని - మోదీ చెప్పారు. మై భారత్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కోసం - కాశీలోని పవిత్ర ఘాట్‌ల వద్ద "మాదకద్రవ్య రహిత యువత అనే ఇతివృత్తంతో 'యువ ఆధ్యాత్మిక సదస్సు' జరిగింది. మాదకద్రవ్య దుర్వినియోగాన్ని ఎదుర్కోవడమే లక్ష్యంగా - నశా ముక్త్ భారత్ అభియాన్ కింద మోడీ ప్రభుత్వం చేపట్టిన విస్తృత ప్రచారంలో భాగంగా ఈ సదస్సు జరిగింది. ఈ శిఖరాగ్ర సమావేశం ఆధ్యాత్మిక సమావేశం కంటే ఎక్కువ అని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో

పేర్కొన్నారు. ఇది మాదకద్రవ్య వ్యసనానికి వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగా యువత ఉద్యమించడాన్ని సూచిస్తుందని అన్నారు. "మాదకద్రవ్యాల ముప్పు లేని భవిష్యత్తును రూపొందించడంలో దేశ యువత ముందుందని మాండవీయ అన్నారు. యువ నాయకులు, ఆధ్యాత్మిక వేత్తలు, సమాజ సేవకులు - మానసిక ఆరోగ్యం, ఆధ్యాత్మికత ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి సమగ్ర విధానాల గురించి చర్చించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన, మాదకద్రవ్య రహిత భారత్ ను నిర్మించాలన్న లక్ష్య సాధనలో యువత పాల్గొనేలా చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------

## PM- JUDGES

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వన మహోత్సవంలో న్యాయమూర్తులు ఉత్సాహంగా పాల్గొనడాన్ని ప్రశంసించారు. పర్యావరణ బాధ్యత పట్ల ప్రజలను ప్రోత్సహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. "ఏక్ పెడ్ మా కే నామ్"కు న్యాయమూర్తుల భాగస్వామ్యం కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని మోదీ ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

---------------------------

## IMD WEATHER

కేరళ, కోస్తా కర్ణాటకలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న 6 రోజుల్లో కేరళ, కర్ణాటక,

తమిళనాడులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలో రాబోయే 3 రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నెల 24 వరకు జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలో రాబోయే 5 రోజుల్లో ఇలాంటి పరిస్థితులే కొనసాగుతాయి. ఈ రోజు బీహార్‌లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**Olympiad 2025**

ఆస్ట్రేలియాలో జరిగిన 66వ అంతర్జాతీయ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ 2025లో - భారత్ - మూడు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్య పతకం గెలుచుకుంది. ఢిల్లీకి చెందిన కనవ్ తల్వార్, ఆరవ్ గుప్తా, మహారాష్ట్రకు చెందిన ఆదిత్య మంగుడి - బంగారు పతకాలు, కర్ణాటకకు చెందిన అబెల్ జార్జ్ మాథ్యూ, ఢిల్లీకి చెందిన ఆదిష్ జైన్ - రజత పతకాలు సాధించగా, ఢిల్లీకి చెందిన అర్చిత్ మానస్ - కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. 1998 తర్వాత భారత్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్‌లో మూడు బంగారు పతకాలు గెలుచుకోవడం ఇది రెండోసారి. 2024లో భారత్ నాలుగు స్వర్ణాలు గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 7వ స్థానంలో నిలిచింది.

**NSD**

----------------------------

**WOMEN'S CRICKET**

లండన్‌లోని లార్డ్స్ లో నిన్న జరిగిన మహిళా క్రికెట్ లో రెండవ వన్డేలో ఇంగ్లాండ్, భారత్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ వర్షం కారణంగా 29 ఓవర్ల మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల నష్టానికి 144 పరుగులు

చేసింది. ఇంగ్లాండ్ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వర్షం అంతరాయం కలిగించడంతో, లక్ష్యాన్ని 24 ఓవర్లలో 115 పరుగులకు కుదించారు. అయిత్ ఇంగ్లాండ్ జట్టు 21 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేధించింది. మూడోవది, చివరి వన్డే మంగళవారం చెస్టర్-లీ-స్ట్రీట్‌లో జరుగుతుంది.

**NSD**

----------------------------

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 124వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

----------------------------

## GANESH CHATURTHI-TRAINS

రాబోయే గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ కొంకణ్‌కు వెళ్లే మార్గాల్లో 262 ప్రత్యేక రైళ్లను నడపనుంది. సెంట్రల్ రైల్వే సావంత్‌వాడి రోడ్, కుడల్, రత్నగిరి, పెర్నెమ్ వంటి గమ్యస్థానాలను కలుపుతూ 192 ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. లోకమాన్య తిలక్ టెర్మినస్, దాదర్, పన్వేల్, థానే, పూణే వంటి కీలక టెర్మినల్స్ నుండి రైళ్లు నడుస్తాయి. లోకమాన్య తిలక్ టెర్మినస్, సావంత్‌వాడి రోడ్ మధ్య 40 రైళ్లు, కుడల్‌కు 36, వివిధ స్టేషన్ల నుండి రత్నగిరి, కుడల్‌కు 24 రైళ్లు, ప్రధాన కేంద్రాలను, కొంకణ్ పట్టణాలను అనుసంధానించే అనేక ఇతర రైళ్లు ఉన్నాయి.

**NSD**

----------------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------

## PM- JUDGES

Prime Minister Narendra Modi today lauded the enthusiastic participation of esteemed judges in the Van Mahotsav celebrations, highlighting their role in inspiring citizens towards environmental responsibility. In a social media post, Mr. Modi expressed confidence that judges' involvement would provide fresh momentum to the nationwide initiative, Ek Ped Maa Ke Naam, aimed at encouraging individuals to plant trees as a tribute to their mothers.

## GANESH CHATURTHI-TRAINS (MUMBAI METRO)

To manage the anticipated passenger rush during the upcoming Ganesh Chaturthi festival, Central and Western Railways have announced a total of 262 special train services on Konkan-bound routes. Central Railway will operate 192 special trains covering popular destinations such as Sawantwadi Road, Kudal, Ratnagiri, and Pernem. Services will run from key terminals including Lokmanya Tilak Terminus, Dadar, Panvel, Thane, and Pune. The schedule includes 40 trains between Lokmanya Tilak Terminus and Sawantwadi Road, 36 to Kudal, 24 each to Ratnagiri and Kudal from different stations, and several others connecting major hubs to Konkan towns. Western Railway will run 70 special services to further accommodate festive season travel demands.

## IMD WEATHER

India Meteorological Department (IMD) has issued red alert for extremely heavy rainfall in Kerela and Coastal Karnatka today. According to the IMD, heavy to very heavy rainfall will continue over Kerala, Karnataka and Tamil Nadu during the next 6 days. The weather agency has forecast heavy rainfall over Odisha, Chhattisgarh, Sub-Himalayan West Bengal, Assam, Tripura, Arunachal Pradesh and Sikkim during the next 3 days. Similar conditions will also be present over Jammu and Kashmir, Himachal Pradesh and Uttarakhand till the 24th of this month. Over Western part of

the nation, these conditions will continue over Konkan, Goa and Madhya Maharashtra during the next 5 days. Light to moderate rainfall with ground lightning is expected over Bihar today. The IMD has also predicted partly cloudy sky and very light rain over Delhi-NCR today.

**OPPOSITION MEETING**

Ahead of the Monsoon Session of Parliament, meeting of the leaders of the opposition Indian National Developmental Inclusive Alliance was held yesterday via video conferencing to finalise their strategies. The meeting was attended by parties including Congress, TMC, Samajwadi Party, Shiv Sena (UBT), DMK, CPI (M), NCP-SCP among others. Congress President Mallikarjun Kharge, Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi, SP leader Ramgopal Yadav and DMK's Tiruchi Siva were among those present in the meeting.

Talking to Media, Congress MP Pramod Tiwari said that during the meeting a consensus was made among the parties to raise the issues like Pahalgam terror attack and Operation Sindoor.

**WOMEN'S CRICKET**

In Women's Cricket, England defeated India by 8 wickets in the second ODI at Lord's in London last night to level the three-match series 1-1. Put into bat first, India posted a target of 144 runs for the loss of eight wickets in the rain curtailed 29-over-match. However, due to further rain interruption during England's chase, the target was reduced to 115 runs in 24 overs. England Women took the game home in 21 overs. For England, Amy Jones scored 46 runs while Tammy Beaumont made 34 runs.

For India, Smriti Mandhana scored 42 runs in 51 balls, while Deepti Sharma remained not out on 30 in 34 balls. Other batters failed to live up to expectation. For England, Sophie Ecclestone scalped three wickets while Em Arlott and Linsey Smith got two wickets each.

The Women in Blue had won the first match after defeating hosts England by 4 wickets in Southampton. The third and final ODI will be played in Chester-le-Street on Tuesday.

**PM - DRUG FREE INDIA**

Prime Minister Narendra Modi has shared an article highlighting the significance of the Yuva Spiritual Summit, calling it a major step toward achieving a drug-free India. In reply to a post by Union Minister for Youth Affairs and Sports, Mansukh Mandaviya, Mr Modi said, Dr. Mandviya elaborates on how the Yuva Spiritual Summit marks a major step in building a drug-free India.

Organised by the MY Bharat initiative, the 'Youth Spiritual Summit' was held on the sacred ghats of Kashi with the theme "Drug-Free Youth for a Viksit Bharat" (Developed India). The summit is part of the Modi government's broader campaign under the Nasha Mukt Bharat Abhiyan (Drug-Free India Movement), aimed at tackling substance abuse through youth-led initiatives.

Dr. Mandaviya, in his post, emphasised that the summit was more than just a spiritual gathering — it represents the beginning of a nationwide youth movement against drug addiction. He said this is a spiritual awakening for a national cause. The youth of India are taking the lead in shaping a future free from the menace of drugs," he wrote.

The event brought together young leaders, spiritual guides, and social influencers who discussed holistic approaches to fighting drug abuse through mental wellness, spirituality, and community engagement.

As part of the summit, awareness sessions, pledges, and youth-centric campaigns were launched to inspire collective action and reinforce the message of a healthier, addiction-free India. The Prime Minister's endorsement of the initiative underlines the government's emphasis on involving youth in the mission to create a developed, drug-free India by 2047.

**Olympiad 2025**

India has secured three gold, two silver and one bronze medals at the 66th International Mathematical Olympiad 2025 held in Australia. Kanav Talwar and Arav Gupta from Delhi, and Aditya Mangudi from Maharashtra have won Gold medals, Abel George Mathew from Karnataka and Adish Jain from Delhi secured Silver medals, while Delhi's Archit Manas secured the Bronze.

This is only the second time since 1998 that India has won three gold medals at the Mathematical Olympiad. In 2024, India had created history

by winning four golds. India ranked 7th globally this year, scoring a record 193 out of 252 points, its highest so far.

## All-party Meeting

Government has convened an all-party meeting today, ahead of the Monsoon Session of Parliament beginning tomorrow. During the meeting, government will seek cooperation from all political parties to ensure smooth functioning of both Houses of Parliament.

Talking to media, Parliamentary Affairs Minister Kiren Rijiju said that the government is ready to discuss important issues to be raised in Parliament. He said, besides, important legislations including Jan Vishwas (Amendment of Provisions) Bill 2025, the National Sports Governance Bill 2025 and the Merchant Shipping Bill, 2024 are expected to be taken up for discussion and passage.